నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**హియరింగ్ డే**

వరల్డ్ హియరింగ్ (వినికిడి) డేని మార్చి 3న నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007లో ప్రారంభించగా, అంతర్జాతీయ చెవి దినోత్సవంగా పిలిచారు. 2016లో దీన్ని వరల్డ్ హియరింగ్ డే గా మార్చారు. ఈ ఏడాది దీని థీమ్ 'చేంజింగ్ మైండ్ సెట్స్: లెట్స్ మేక్ ఇయర్ అండ్ హియరింగ్ కేర్ ఏ రియాలిటీ ఫర్ ఆల్ (మారుతున్న మనస్తత్వాలు: చెవి, వినికిడి సంరక్షణను అందరికి అందేలా చేద్దాం)'.

nipuna
Every Wednesday Free Supplement
07.
27 మార్చి 2024
పేజీలు 8

# మైనారిటీల హస్తకళా వస్తువుల ప్రదర్శన కోసం ప్రారంభించిన పథకం?

1. స్టేట్‌మెంట్స్
ఎ. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ కమిషన్ సిఫారసుల మేరకు 7వ రాజ్యాంగ సవరణ చట్టం- 1956 ప్రకారం భాషాపరమైన మైనారిటీ రక్షణ కోసం కొత్తగా రాజ్యాంగ నిబంధన 350B ని భారత రాజ్యాంగంలో చేర్చారు
బి. భాషాపరమైన మైనారిటీ రక్షణ సంక్షేమం కోసం ఒక ప్రత్యేక అధికారిని కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ తీర్మానం ప్రకారం నియమించారు
సి. రాజ్యాంగ నిబంధన 350B ప్రకారం 1957లో భాషాపరమైన మైనారిటీల కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించారు
**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, సి సరైనవి, బి తప్పు

2. **భారత రాజ్యాంగం పౌరులకు మత హక్కును కల్పిస్తుంది. దీనికి సంబంధించి కింది వాటిలో తప్పుగా పేర్కొన్న అంశాన్ని గుర్తించండి?**
1) భారత పౌరులకు ఎలాంటి పరిమితులు లేని మత హక్కు అందుబాటులో ఉంది
2) ఒక మతాన్ని అభివృద్ధి చేయడానికి పన్నులు చెల్లించాలని రాజ్యం పౌరులను నిర్బంధం చేయలేదు
3) రాజ్యం నిర్వహిస్తున్న విద్యాసంస్థలో మత ప్రచారం పూర్తిగా నిషేధం
4) రాజ్యం నిర్వహిస్తున్న విద్యాసంస్థలో మత ప్రచారం పూర్తిగా నిషేధం కానప్పటికీ ఇతర మతస్థులపై వారి అనుమతి లేకుండా మత ప్రచారం చేయడం నిషేధం

3. **భారతదేశంలో జరిగే అన్ని వివాహాల రిజిస్ట్రేషన్ (నమోదు) తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఏ కేసు విషయంలో ఆదేశించింది?**
1) డానియల్ లపన్నీ వర్సెస్ భారత ప్రభుత్వం
2) అశోక్ కుమార్ వర్సెస్ భారత ప్రభుత్వం
3) సీమా వర్సెస్ అశ్వనీకుమార్
4) శారదా వర్సెస్ ధరంపాల్




4. **రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రకారం కేంద్ర ప్రభుత్వం గో వధను నిషేధించింది?**
1) నిబంధన 42 2) నిబంధన 44
3) నిబంధన 48
4) జంతువుల పట్ల క్రూరంగా ప్రవర్తించడం నిషేధించే షెడ్యూల్‌లోని 17వ అంశంలోని జాబితా 3

5. **మైనారిటీల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నూతన 15 అంశాల కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
1) 2005 2) 2006
3) 2007 4) 2008

6. **కేంద్ర ప్రభుత్వం జైనులకు మతపరమైన మైనారిటీ హోదాను ఎప్పుడు కల్పించింది?**
1) 2014, జనవరి 27
2) 2015, జనవరి 27
3) 2014, ఫిబ్రవరి 28
4) 2015, ఫిబ్రవరి 28

7. **మైనారిటీ వర్గాలు నివసించే ప్రాంతాల్లో డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించడం కోసం 2014లో ప్రారంభించిన పథకం?**
1) మైనారిటీ సైబర్ గ్రామ్ పథకం
2) మైనారిటీ సైబర్ స్కిల్ పథకం
3) మైనారిటీ సైబర్ నాలెడ్జ్ పథకం
4) మైనారిటీ సైబర్ సిటీ పథకం

8. స్టేట్‌మెంట్స్
ఎ. వక్ఫ్‌ల పాలన, మైనారిటీలను ప్రభావితం చేసే మతపరమైన అంశాల విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి సలహాలివ్వడం కోసం వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, వాటి అభివృద్ధికి కృషి చేయడం కోసం 1964లో కేంద్ర వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేశారు
బి. పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో 1989లో ఏర్పాటు చేసిన మౌలానా ఆజాద్ ఫౌండేషన్‌కు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి అధ్యక్షులుగా ఉంటారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

9. **మిషన్ ఎంపవర్‌మెంట్- 2014 ప్రధాన ఉద్దేశం?**
1) మైనారిటీల రక్షణ, భద్రత, ఉపాధి కల్పన, విదేశీ ఉన్నత విద్యా కల్పన
2) మైనారిటీల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న తీరును తెలుసుకోవడం
3) మైనారిటీ సంక్షేమానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలకు విదేశీ స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని బలోపేతం చేయడం
4) మైనారిటీల్లోని పేదల సమగ్ర అభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించడం

10. **మైనారిటీలు తయారు చేసిన హస్తకళా వస్తువుల ప్రదర్శన కోసం ప్రారంభించిన పథకం?**
1) హునార్ హాత్
2) మెలటెత్ హాత్
3) హునార్ ఘర్
4) హునార్ మెహబత్

11. **కింది పథకాలు, సంవత్సరాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. నయా మంజిల్ | 1. 2013 |
| బి. మౌలానా ఆజాద్ సేహత్ | 2. 2012 |
| సి. సీఖో ఔర్ కమావో | 3. 2015 |
| డి. నయా రోష్నీ | 4. 2014 |

1) ఎ-1, బి-4, సి-1, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-4, సి-3, డి-1

12. **ప్రస్తుతం డిమాండ్ ఉన్న రంగాల్లో ఉద్యోగాలు పొందేందుకు అల్పసంఖ్యాక వర్గాలకు జాతీయ అంతర్జాతీయ స్థాయి సంస్థల సహకారంతో శిక్షణ అందించడం కోసం 2014లో ప్రారంభించిన పథకం?**
1) మానస్ (MANAS)
2) ఫెమస్ (FEMAS)
3) కానస్ (KANAS)
4) ఏదీకాదు

13. **విద్యా సంబంధిత స్కాలర్‌షిప్‌లను పొందిన మైనారిటీ యువతుల గ్రాడ్యుయేట్ తర్వాత వివాహాల కోసం షాదీ షగున్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం?**
1) రూ.25 వేలు 2) రూ.51 వేలు
3) రూ.75 వేలు 4) రూ.81 వేలు

14. **కేంద్ర ప్రభుత్వ స్థాయిలో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 2004 2) 2005
3) 2006 4) 2007

15. **హజ్ యాత్రికులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పించే లక్ష్యంతో భారతీయ హజ్ కమిటీ చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?**
1) 1991 2) 2000
3) 2001 4) 2002

16. స్టేట్‌మెంట్స్
ఎ. ఉపాధి కోల్పోయిన కార్మికులకు 6 నెలల పాటు నిరుద్యోగ భృతిని కల్పించే ఉద్దేశంతో 2005లో రాజీవ్ గాంధీ శ్రామిక్ కల్యాణ్ పథకాన్ని ప్రారంభించారు?
బి. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగ నిబంధన 43(ఎ)లో పేర్కొన్నారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

17. **కింది చట్టాలు, సంవత్సరాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. కనీస వేతనాల చట్టం | 1. 1952 |
| బి. ప్లాంటేషన్ చట్టం | 2. 1951 |
| సి. గనుల చట్టం | 3. 1936 |
| డి. బోనస్ చెల్లింపుల చట్టం | 4. 1965 |

1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

18. **తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్?**
1) 155326 2) 155336
3) 333155 4) 666155

19. **అసంఘటిత రంగంలో ఉన్న దాదాపు 30 కోట్ల మంది కార్మికుల్లో పొదుపు అలవాటును పెంపొందించే లక్ష్యంతో 2010లో ప్రారంభించిన పథకం?**
1) స్వావలంబన్
2) శ్రామిక్ కల్యాణ్
3) స్వావలంబన్ పరియోజన
4) శ్రామిక్ దోస్త్

20. **2015లో ప్రారంభించిన అటల్ పెన్షన్ యోజన ద్వారా ప్రయోజనం పొందే వారి వయస్సు?**
1) 18 నుంచి 35 సంవత్సరాలు
2) 18 నుంచి 40 సంవత్సరాలు
3) 21 నుంచి 59 సంవత్సరాలు
4) 18 నుంచి 59 సంవత్సరాలు

21. **1986లో ప్రారంభించిన సార్వత్రిక టీకాల కార్యక్రమానికి కొనసాగింపుగా 2014, డిసెంబర్‌లో ప్రారంభించిన మిషన్ ఇంద్రధనస్సు ద్వారా ఎన్ని రకాల వ్యాధులకు టీకాలను అందిస్తున్నారు?**
1) 5 2) 6 3) 7 4) 8

22. **భారతదేశంలో బాలల సంక్షేమం కోసం యునిసెఫ్ నిర్వహిస్తున్న కార్యక్రమం?**
1) మాస్టర్ ప్లాన్ ఆఫ్ ఆపరేషన్స్ 1978
2) మాస్టర్ ప్లాన్ ఆఫ్ ఇమ్యూనైజేషన్ 1979
3) మాస్టర్ ప్లాన్ ఆఫ్ చిల్డ్రన్ ప్రొటెక్షన్ 1980
4) మాస్టర్ ప్లాన్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్ 1977

23. **బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం 2005 ప్రకారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1) 2005 2) 2006
3) 2007 4) 2008




24. **10 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు గల బాలురకు లింగపరమైన సున్నితత్వాన్ని, మహిళల పట్ల గౌరవాన్ని, నైతిక ప్రవర్తనను నేర్పడం కోసం కేంద్ర ప్రభుత్వం 2014లో ప్రారంభించిన పథకం?**
1) సాక్షం (SAKSHAM)
2) సబల (SABALA)
3) లక్షం (LAKSHAM)
4) ఏదీకాదు

25. **బాలల హక్కులకు సంబంధించిన హేగ్ కన్వెన్షన్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ఆమోదించింది?**
1) 2001 2) 2002
3) 2003 4) 2004

26. **బాలల పట్ల జాతీయ విధానం 1974 ప్రకారం ఎన్ని సంవత్సరాల్లోపు పిల్లలను బాలలుగా పరిగణిస్తారు?**
1) 14 2) 16
3) 18 4) 21

27. **రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లక్ష్యం?**
1) 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులకు క్రీడలో ప్రావీణ్యాన్ని పెంపొందించడం
2) 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులకు సైన్స్, గణితం, టెక్నాలజీ రంగాల్లో శిక్షణ అందించడం
3) 14 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థినులకు క్రీడా రంగంలో శిక్షణ అందించడం
4) 21 నుంచి 31 సంవత్సరాల మధ్య గల యువతకు ఉపాధికి అవసరమైన నైపుణ్య శిక్షణను అందించడం

28. **బాలికల సంరక్షణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసిన కాలం?**
1) 1991-2000
2) 2001-2011
3) 2005-2014
4) 2013-2022

29. స్టేట్‌మెంట్స్
ఎ. వేధింపులు ఎదుర్కొంటున్న మహిళల రక్షణ కోసం దేశంలో మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం భరోసా సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది
బి. హింసాత్మక ఘటనల నుంచి బయటపడిన మహిళలకు ఒకే చోట వైద్య, న్యాయ, మానసిక సహాయ సేవలను అందించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సఖి కేంద్రాలను (వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్స్) ఏర్పాటు చేసింది
**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనది

30. స్టేట్‌మెంట్స్
ఎ. ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2003లో ప్రవాసీ బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది
బి. దేశంలోని కార్మికుల సంక్షేమం కోసం 2014లో కేంద్ర ప్రభుత్వం పండిట్ దీన్‌దయాళ్ శ్రమయేవ జయతే యోజనను ప్రారంభించింది
**పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనది

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-3, | 4-3, |
| 5-2, | 6-1, | 7-1, | 8-3, |
| 9-2, | 10-1, | 11-3, | 12-1, |
| 13-2, | 14-3, | 15-4, | 16-4, |
| 17-1, | 18-1, | 19-1, | 20-2, |
| 21-3, | 22-1, | 23-3, | 24-1, |
| 25-3, | 26-3, | 27-2, | 28-1, |
| 29-4, | 30-4. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

